# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు పత్రిక

సంపుటి : 01  సంచిక : 46  బుధవారం  05- 11 - 2025  పేజిలు : 4  వెల. 2 /-




# ఫీజు రీయంబర్స్‌మెంట్ పై ప్రభుత్వం సంచల నిర్ణయం



**హైదరాబాద్, నవంబర్ 04 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంటుంది. ఈ నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు ఆందోళనకు దిగుతామంటూ పలు దఫాలుగా ప్రకటన లు చేస్తున్నాయి. అలాంటి వేళ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు 15 మంది తో ఈ కమిటీని నియమించింది. ఇక కాలేజీల నుంచి ఈ కమిటీలో ముగ్గురికి చోటు కల్పిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఈ కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు కల్పించినట్లు స్పష్టం చేసింది. ఈ కమిటీ.. పీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది.

అలాగే ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. అయితే మూడు నెలల్లో ఈ కమిటీ నివేదిక అందజేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో క్లియర్ కట్‌గా సూచించింది. అలాగే విద్యా సంస్థలు స్పష్టం చేసిన సూచనలపై సైతం అధ్యయ నం చేయాలని ఈ సందర్భంగా కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరుగుతోంది. సమయానికి ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో.. కాలేజీ యాజమాన్యం తమ కళాశాలల బంద్‌కు పిలుపునిస్తుంది. ఆ క్రమంలో కాలేజీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. దీంతో వాయిదాల రూపంలో నగదు చెల్లిస్తామంటూ కాలేజీల యాజ మాన్యానికి ప్రభుత్వం తెలుపుతోంది. అందుకు ఆ కాలేజీల యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తోంది.

అలా పలు దఫాలుగా నగదు చెల్లిస్తున్నాయి. అయితే కొన్ని సమయాల్లో నగదు చెల్లింపులు తీవ్ర ఆలస్యమవుతోంది. దీంతో ప్రభుత్వ వ్యవహారశైలిపై యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో కాలేజీల యాజ మాన్యం రంగంలోకి దిగి బంద్ అంటూ ప్రకటనలు చేస్తున్నాయి. ఈ తరహా ఘటనలు పునరావృతం కావడం తో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభు త్వానికి కీలక సూచనలు చేయాలంటూ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## మంత్రి అజారుద్దీన్‌కు శాఖలు కేటాయించిన ప్రభుత్వం



**హైదరాబాద్, నవంబర్ 04 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** ఇటీవల మంత్రిగా తెలంగాణ కేబినెట్‌లో చేరిన అజారుద్దీన్ తాజాగా శాఖలు కేటాయించారు సీఎం. మైనార్టీల సంక్షేమం, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మినిస్టర్‌గా అజారుద్దీన్ గత నెల 31న ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.. ఆయనతో ప్రమాణం చేయించారు.

ఖాళీగా ఉన్న మూడు స్థానాల్లో ఒక దాన్ని.. కాంగ్రెస్ అధిష్ఠానం భర్తీ చేసింది. ముఖ్యమంత్రి సిఫారసుతో, రాష్ట్ర మంత్రిగా మాజీ క్రికెటర్ మహ్మద్ అజరుద్దీన్‌తో ప్రమాణం చేయించారు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. దీంతో మాజీ క్రికెటర్ కాస్తా ఏ చట్టసభలోనూ సభ్యుడు కాకుండానే మంత్రయి పోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సమక్షంలో రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన అజరుద్దీన్.. హై కమాండ్ కు ధన్యవాదాలు తెలిపారు. తనను నమ్మి అవకాశం కల్పించారన్న అజర్.. తనకు సపోర్ట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇండియన్ క్రికెట్ చరిత్రలో మహ్మద్ అజరుద్దీన్‌ది అంతులేని కథ. అత్యంత ప్రతిభావంతుల్లో ఒకరిగా పేరు తెచ్చు కున్న ఈ వెటరన్ క్రికెటర్‌ని.. అంతేస్థా యిలో వివాదాలు చుట్టుముట్టాయి. తీవ్ర ఆరోపణలతో ఆట నుంచి వైదొ లిగిన ఈ మణికట్టు మాంత్రికుడు.. రాజకీయాల్లోనూ రాణించి.. మధ్యలో డక్కాముక్కీలు తిని, ఇప్పుడు సరికొత్త ఇన్నింగ్స్ మొదలెట్టారు. ఒకనాడు హైదరాబాదీగా ఇండియన్ క్రికెట్‌లో ఓ వెలుగు వెలిగిన అజర్.. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర కేబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే, క్రికెట్ మైదానం నుంచి రాజకీయ అధికార కేంద్రం దాకా.. ఆయన ప్రయా ణం ఎన్నో ఎత్తుప ల్లాలను, ఊహించని మలుపులనూ చూసిందని చెప్పొచ్చు. ఆట నుంచి నేటి అమాత్య పదవి వరకు ఆయనను చుట్టుముట్టిన వివాదాలు, విషాదాలు అలాంటివి మరి.

## వ్యవసాయ రంగం అభివృద్ధి దేశ ఆర్థిక ప్రగతికి మూలం



**హైదరాబాద్, నవంబర్ 04 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయ రంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించుకోవడమేనని పేర్కొన్నారు. ఇవాళ (మంగళవారం) హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. దేశంలోని 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి. వ్యవసాయ రంగం కీలక పాత్ర..

వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.

2 లో

## ఒక్క ఛాన్స్ అని.. తెలంగాణని దివాళా తీయించారు..

**హైదరాబాద్, నవంబర్ 04 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ(మంగళవారం) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి బతుమిలాడుతున్నాడని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి కేటీఆర్. రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. తెలంగాణ రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆరోపించారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 700 మంది రైతులు ఆత్మహత్య చేసుకునే లాగా చేశారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 165 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ఫైర్ అయ్యారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. కేసీఆర్ హయాంలో అద్భుతంగా నడిచిన పాఠశాలలు మూత పడేలాగా చేశారని ఆక్షేపించారు మాజీ మంత్రి కేటీఆర్.హస్తం పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 100 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. ఇవాళ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను ఆగం చేశారని విమర్శించారు.



ఆయనకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే తెలంగాణ రాష్ట్రాన్ని ఆఖరి స్థానంలో నిలబెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీసీలే రాజ్యాధికారానికి బలం



**నల్లగొండ నవంబర్ 04 క్రైమ్ కౌంటర్ న్యూస్ : :** జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఆర్ గార్డెన్లో బీసీ జేఏసీ, ఇంటెలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో "ఓపెన్ టాక్ విత్ మల్లన్న" కార్యక్రమం జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కన్వీనర్ వట్టే జానయ్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటెలెక్చువల్ ఫోరం సభ్యులు, మేధావులు, విద్యార్థి నాయకులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, టిఆర్పి పార్టీ వ్యక్తుల కోసం కాదని, మహనీయుల ఆశయాల సాధన కోసమే పుట్టిందని తెలిపారు.

## ముగిసిన తొలి విడత ప్రచారం




**పాట్నా: నవంబర్ 04 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** బిహార్ అసెంబ్లీ తొలిదశ ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రంతో తెరపడింది. బీజేపీ, జనతాదళ్ (యునైటెడ్), ఆర్జేడీ, కాంగ్రెస్, జన్ సురాజ్, ఇతర పార్టీలకు చెందిన స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రచారం చివరి రోజు సుడిగాలి

2 లో

## వ్యవసాయ రంగం అభివృద్ధి

# దేశ ఆర్థిక ప్రగతికి మూలం

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో తొలిస్థానంలో నిలిచాం..
పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వేరే దేశాలకు కూడా భారతదేశం నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయి యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.
రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశాం..
2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ధి పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు. జీఎస్టీ 2.0 ద్వారా రైతులకు ఉపయోగపడేలా ట్రాక్టర్లు, మెషీన్లపై భారీగా జీఎస్టీ తగ్గించామని ప్రకటించారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. సాగు ఖర్చు కూడా భారీగా తగ్గి, రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్ వంటి అగ్రి టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ముగిసిన తొలి విడత ప్రచారం

పర్యటనలు సాగిస్తూ పోటీపోటీ ర్యాలీలు నిర్వహించారు. 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో నవంబర్ 6 తొలి విడత పోలింగ్ జరుగనుంది. రెండో విడత పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.
రికార్డు గెలుపు ఖాయం: మోదీ
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు 'నమో యాప్' ద్వారా పార్టీ మహిళా కార్యకర్తలతో మాట్లాడారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో దగ్గరుండి తాను చూశానని, భారీ మెజారిటీతో ఎన్డీయే గెలుస్తుందని తాను చెప్పగలనని అన్నారు. 20 ఏళ్ల రికార్డును బ్రేక్ చేసేందుకు ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పారు. 'జంగిల్ రాజ్' టీమ్ ఘోరంగా ఓడిపోతుందని, ఎన్డీయే హయాంలోనే బిహార్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు.
అమిత్‌షా, రాహుల్ పోటాపోటీ
తొలి విడత ప్రచారం చివరిరోజున కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దర్భంగాలో ప్రచారం చేశారు. మోతిహారి, బేతియాలో రోడ్ షోలు నిర్వహించారు. లాలూ, రబ్రీ హయాంలో జంగిల్ రాజ్‌ను చూసిన ప్రజలు తిరిగి వారికి అవకాశం ఇవ్వకూడదన్నారు. బీజేపీకి ఓటు వేయాలని కోరారు. ఆర్జేడీ నేత, మహాగఠ్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ ఎన్నికల్లో నితీష్ ప్రభుత్వాన్ని మట్టికరిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'మై-బిహిన్ మాన్ యోజన' ద్వారా జనవరి 14న సంక్రాంతి రోజున రాష్ట్రంలోని మహిళలకు ఏడాదికి రూ.30 వేలు కానుకగా అందజేస్తామని వెల్లడించారు. కనీస మద్దతు ధరతో పాటు బోనస్‌గా రేతులు క్వింటాలు వరికి రూ.300, గోధువులకు రూ.400 చెల్లిస్తామని హామీ ఇచ్చారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారు.
రాహుల్, ప్రశాంత్ కిషోర్, నితీష్ సైతం..
జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ సైతం సందేశ్, ఆరా, షాపూర్ నియోజకవర్గాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. రాష్ట్ర పాలనా వ్యవస్థను మార్చే కొత్త ఆప్షన్‌గా తమ పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలు కోరారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఔరంగాబాద్‌లో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. మహాగఠ్‌బంధన్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నితీష్ కేవలం ప్రభుత్వానికి మాస్క్ అని, ఢిల్లీ నుంచి మోదీ, అమిత్‌షానే బిహార్‌ను నడిపిస్తున్నారని చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే నలందా యూనివర్శిటీ తరహాలోనే బిహార్‌ను కూడా వరల్డ్ బెస్ట్ యూనివర్శిటీలలో ఒకటిగా చేస్తామని, ప్రపంచ దేశాల నుంచి ఇక్కడకు చదువుకునేందుకు వస్తారని అన్నారు. కాగా, ఎన్డీయే అభ్యర్థులకు మద్దతుగా ఖగరియా, బెగుసరాయ్, పాట్నా జిల్లాల్లో నితీష్ కుమార్ ప్రచారం సాగించారు.

# రక్తదానం చేసే వారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తక్కువ

## జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షులు పిల్లి శివశంకర్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్ నగర్ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ మీరా నవంబర్ 04** సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ పట్టణం లోని సింధు హాస్పిటల్ లో లక్ష్మి అనే మహిళకు మోకాలి సర్జరీ కొరకు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం కావడంతో లంక కిరణ్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షులు పిల్లి శివశంకర్ తెలియజేశారు.ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షులు పిల్లి శివశంకర్ మాట్లాడుతూ రక్తదానం పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేల ప్రకారం రక్తదానం చేసే వారికి గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలియజేయడం జరిగిందని రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడమే కాకుండా మన ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చునని అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు,రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి, పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్, నవీన్, కాశి విశ్వనాథ్, కె సాయి, జయంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అభయాంజనేయ స్వామి దేవాలయం లో విశేష పూజలు, అభిషేకాలు అన్నదానం



**క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు నవంబర్ 4 చిలుకూరు మండల రిపోర్టర్** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ఈ రోజు మంగళవారం, నవంబర్ నెల 4 వ తేదీ, కార్తీక మాసం రెండవ మంగళవారం రోజు శుభ సందర్భంగా మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ,ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అన్నదానం చేయించిన దాతలు ఆకుపాముల వాస్తవ్యులు శ్రీ ఉమేష్ మల్లీశ్వరి దంపతులు , మరియ కోదాడ వాస్తవ్యులు శ్రీ శామకూరి నాగమణి దంపతులు, హుజూర్ నగర్ వాస్తవ్యులు శ్రీ సింగిరికొండ మణికంఠ విహారి, వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఆలయం కమిటీ వారిచే అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ లు చేసారు. ఆ తర్వాత ఆలయం అర్చకులు భక్తుల కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 12 గంటకు భక్తులు కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు దాదాపు 500 వందల పై చిలుకు అన్ని ప్రసాదాన్ని స్వీకరించారు.ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య , కమిటీ సభ్యులు కు స్వామి వారి ఆశీస్సులు తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు.ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు,బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారు శ్రీనివాసరావు, లక్ష్మయ్య, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, వీరభద్రం, సుశీల,, లక్ష్మీ, రోజా భవానీ, లక్ష్మి ,లావణ్య మంగమ్మ పద్మ, రమేష్ మరియు గ్రామం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో విశేష పూజలు, అన్నదానం.

**క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, చిలుకూరు. నవంబర్ 04 ( తోళ్ళ గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో)** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామం కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ఈ రోజు మంగళవారం, నవంబర్ నెల 4 వ తేదీ, కార్తీక మాసం రెండవ మంగళవారం రోజు శుభ సందర్భంగా మంగళవారం రావడం , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ,ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు. అన్నదానం చేయించిన దాతలు ఆకుపాముల వాస్తవ్యులు శ్రీ ఉమేష్ మల్లీశ్వరి దంపతులు , మరియ కోదాడ వాస్తవ్యులు శ్రీ శామకూరి నాగమణి దంపతులు, హుజూర్ నగర్ వాస్తవ్యులు శ్రీ సింగిరికొండ మణికంఠ విహారి, వారి కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో ఆలయ కమిటీ ఛైర్మన్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయం కమిటీ వారిచే అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు చేసారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయం ఛైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు , కమిటీ సభ్యుల వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అన్నదాతలు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.
ఆ తర్వాత ఆలయం అర్చకులు భక్తుల కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 12 గంటకు భక్తులు కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు దాదాపు 500 వందల పై చిలుకు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య , కమిటీ సభ్యులు కు స్వామి వారి ఆశీస్సులు తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారు శ్రీనివాసరావు, లక్ష్మయ్య, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, వీరభద్రం, సుశీల, లక్ష్మీ, రోజా భవానీ, లక్ష్మి ,లావణ్య మంగమ్మ పద్మ, రమేష్ మరియు గ్రామం పెద్దలు తదితరులు పాల్గొన్నారు. మరియు స్వామివారి భక్తులకు మనవి. బుధవారం (05-11-2025 )న సాయంత్రం 7-30 గంటలకు ఆలయ కమిటీ ఛైర్మన్, కమిటీ సభ్యులు, మరియు ప్రధాన



అర్చకుల ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారి తెప్పోత్సవం జరుగును. కావున ఈ మా మనవిని స్వీకరించి చిలుకూరు మరియు పరిసర గ్రామ ప్రజలు, భక్తులు, ప్రతి ఒక్కరూ ఈ తెప్పోత్సవం కార్యక్రమంలో పాల్గొని దేవుని యొక్క ఆశీస్సులు పొందగలరని కోరుతున్నాము

# సమాజంలోని అన్ని వర్గాలకు వాసవి క్లబ్ సేవలు..







## ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: –** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక సేవలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు చెప్పారు. మంగళవారం తన నివాసంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ కల్వకుర్తి నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో సేవలు నిర్వహిస్తున్నామన్నారు. చేసిన సేవలకు రాష్ట్రపతి అవార్డు సైతం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కు లభించింది అన్నారు. కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు మరింత ముందుకు తీసుకువెళ్లాలని రమేష్ బాబు కోరారు. సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షునిగా బాదం హరీష్, కార్యదర్శిగా గోవింద సంతోష్, కోశాధికారిగా మాచిపెద్ది రవి, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా బాదం సాయి లక్ష్మి, కార్యదర్శిగా గోవిందు మౌనిక, కోశాధికారిగా మాచిపెద్ది కల్పనలు 10 10 ఫాం ను ఎలెక్ట్ గవర్నర్ కల్మిచర్ల%బ% రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 లో క్లబ్ల ద్వారా సేవలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ కోశాధికారి కల్వ హరికృష్ణ మాట్లాడుతూ గతానికి భిన్నంగా సేవలను కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శివా జగదీశ్వర్, కల్మిచర్ల గోపాల్, చిదిరి శ్రీనివాస్, జూలూరు సత్యం, సంతోష్, అశోక్, మాజీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కల్మిచెర్లస్రవంతి, అధ్యక్షుడు బాదం రాఘవేందర్, బాదం ధనలక్ష్మి, కార్యదర్శి నీలా కోటేశ్వర్, కోశాధికారి మాచి పెద్ది రవి, కల్పన, చిగుళ్ల పల్లి శ్రీధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# 108 సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి

**క్రైమ్ కౌంటర్ న్యూస్ నవంబర్ 4** హనుమకొండ అత్యవసర వాహనాల 108 జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉన్న 108 అంబులెన్స్ ను తనిఖీ చేయడం జరిగింది అంబులెన్స్ లో అధునాతనమైన వైద్య పరికరాలు ఎలా పనిచేస్తున్నాయి మరియు అత్యవసర మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేయడం జరిగింది .ప్రజలకు నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు చేయాలని సూచించారు. అత్యధిక టెక్నాలజీతో 108 సర్వీస్కు నడుస్తుందని దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ప్రజలు చలికాలంలో సంభవించే వ్యాధులనుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి ప్రమాదాలు జరిగిన వెంటనే 108 కి కాల్ చేసి అత్యవసర వైద్య సేవలు పొందాలని సూచించారు. 108 కి కాల్ రాగానే 30 సెకండ్లలో బయలుదేరి మెరుగైన ప్రాథమిక చికిత్స చేసుకుంటూ దగ్గరలో ఉన్న గవర్నమెంట్ కు ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. 108 సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మరియు గత జనవరి నుండి అక్టోబర్ వరకు 1108 ప్రాణాలు కాపాడినందుకు 108 సిబ్బందిని అభినందించారు.



# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా

### ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు తో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వర్ధన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు





**క్రైమ్ కౌంటర్ న్యూస్ నవంబర్ 4** ఈ రోజు...హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి.నవీన్ యాదవ్ కి మద్దతుగా నవీన్ యాదవ్ గెలుపు కోసం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలోని జవహర్ నగర్ మరియు వెంగల్ రావు నగర్ కాలనీలలోని పలు బూతులలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు తో జూబ్లీహిల్స్ బై-ఎలక్షన్స్ ప్రచారంలో పాల్గొన్న వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు %డ% వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరుపట్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# దోమల నిర్మూలనకు ఆయిల్ బాల్స్





**క్రైమ్ కౌంటర్ న్యూస్ నవంబర్ 4** హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 3,తరంగాలు: గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండలో దోమల లార్వా నిర్మూనలకు స్ప్రేయింగ్ నిర్వహించారు.వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకుకాజీపేట మండలంలోని 46 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్,వస్కుల శంకర్, 46వ డివిజన్ అధ్యక్షుడు, వస్కుల నాగరాజు ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండలో ఏకశిలా హై స్కూల్, ఆవరణలో జి డబ్ల్యూ ఎం సి సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, జవాన్ మంద అనిల్ సానిటరీ సిబ్బంది, జి డబ్ల్యు ఎం సి హెల్త్ అసిస్టెంట్ శ్రవణ్, హెల్త్ సిబ్బంది సిబ్బందితో కలిసి ఏకశిలా స్కూల్ ఆవరణ తోపాటు చుట్టుపక్క ప్రాంతాల్లో , మలేరియా స్ప్రే పంపింగ్, ఆయిల్ బాల్స్ వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కురిసిన వానలతో చెరువులు, కుంటల్లో నీరు చేరిందని, దీంతో దోమలు వృద్ధి చెందాయన్నారు. వాటి నివారణకు ఆయిల్ బాల్స్ వేయడంతో లార్వ దశలోనే దోమలు మృతి చెందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏకశిలా స్కూల్ ప్రిన్సిపాల్ బిక్షపతి, ఫిజికల్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల జీవనాధారం పై పంచాయితీ ఉద్యోగి పంజా మాజీ ప్రజా ప్రతినిధుల అండదండలతో చెన్నారం పంచాయితీ ఉద్యోగి అక్రమ కార్యకలాపాలు






**క్రైమ్ కౌంటర్ న్యూస్ నవంబర్ 4** వర్ధన్నపేట మండల పరిధిలోని చెన్నారం గ్రామ పెద్దచెరువు ఇటీవల ఎడతెరిపి కురిసిన వర్షాల కారణంగా గండి పడగా గ్రామ పంచాయితీ ఉద్యోగి ఎటువంటి ఎక్సైజ్ శాఖ అనుమతులు లేకుండా గీతవృత్తే జీవనాధారంగా బ్రతుకుతున్న కళ్ళు గీతా కార్మికులకు తెలియకుండా చెరువు గట్టు మీద ఉన్న ప్రస్తుతం కళ్ళు పారే దిశలో ఆన్న ఈతచెట్లను అక్రమంగా తొలగించి చెరువు గండిలో వేసి పూడ్చడంతో స్థానిక కళ్ళు గీత కార్మికులు ఎక్సైజ్ శాక అధికారులకు మా జీవనాధారమైన ఈత చెట్లను మాకు ఎటువంటి సమాచారం గానీ ఎక్సైజ్ శాఖ అనుమతులు గానీ తీసుకోకుండా తొలగించిన మాకు ప్రస్తుతం కల్లుద్వారా వస్తున్న రోజు వారీ ఆదాయానికి అడ్డుకట్టవేసి ఆర్థిక నష్టానికి కారకుడైన పంచాయితీ ఉద్యోగి పై చర్యలు తీసుకోవాలని ధరకాస్తు ఇచ్చారు ఈ సంఘటనపై గౌడ సంఘ సభ్యులు స్థానికులు చాలా ఆగ్రహంగా ఉన్నారు

## విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

**క్రైమ్ కౌంటర్ న్యూస్ నవంబర్ 4** విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హౌతెలిపారు.హౌవిద్యుత్ శాఖ వినియోగదారుల దినోత్సవంలో భాగంగా హౌ మంగళవారం మియాపూర్ డివిజన్ లోని స్టాలిన్ నగర్ కాలనీలో టీజిఎస్పీడీసీఎల్ అధికారులు ఎస్ఈ హౌరవికుమార్,ఏడీఈ హరికృష్ణ,సంబంధిత హౌవిద్యుత్ అధికారులతో కలిసి కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి పర్యటించారు..కాలనీలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలనీ,ట్రాన్స్ఫార్మర్లను పెంచాలని కార్పొరేటర్ ఉప్పలపాటి అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో టీజిఎస్పీడీసీఎల్ సంబంధిత అధికారులు ఏఈ శ్రీనివాస్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ రమేష్,లైన్మెన్ పవన్, హౌప్రసాద్, సిబ్బంది,స్టాలిన్ నగర్ కాలనీ వాసులు రాణి, వెంకటేష్, శ్యామల, నరేష్, రాములు, వేణు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## టీకాలతోనే గాలికుంటు వ్యాధి నివారణ...



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: –** పశువులకు సమయానికి టీకా వేస్తే గాలి కుంటు వ్యాధిని నివారించవచ్చని రాష్ట్ర మానిటరింగ్ టీం డాక్టర్ వెంకటయ్య గౌడ్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, తెలిపారు. మంగళవారం కల్వకుర్తి మండలం లోని జీడిపల్లి గ్రామంలో పశువులకు టీకా వేసి, రాష్ట్ర మానిటరింగ్ టీం వెంకటయ్య గౌడ్ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్హౌ జ్ఞాన శేఖర్, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈనెల 14వ తేదీ వరకు గాలి కుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని తెలిపారు. గాలి కుంటు వ్యాధి సోకితే పశువులలో ఉత్పాదక శక్తి పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుందన్నారు గాలికుంటు వ్యాధి నివారణకు ఉచితంగా వేస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గాలికుంటు వ్యాధి తీవ్రతహౌ అధికమైతే పశువులు మరణించే అవకాశం ఉంది, దీనిని మొదటి దశలోనే గుర్తించి పశు వైద్య అధికారుల సలహాలు తీసుకుంటే రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ భాస్కర్ రెడ్డి, మండల పశు వైద్య అధికారి డాక్టర్ నాగరాజ్, మరియు సిబ్బంది జె వి ఓ రాజు, ప్రణీత, ఆంజనేయులు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ని శాలువాతో సన్మానించిన... గుజ్జుల మహేష్...



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: –** మంగళవారం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి మరియు ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి బీసీ రిజర్వేషన్ గురించి చర్చించడం జరిగిందని గుజ్జుల మహేష్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై అవగాహన సదస్సు నిర్వహించిన సి ఐ చరమందరాజు






**క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్ నగర్ నవంబర్ 04**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో రోడ్డు ప్రమాదాల నివారనకై పలు గ్రామాలకు చెందిన గ్రామస్తులకు ఆటో డ్రైవర్లకు లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించిన హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మోహన్ బాబు, ఎంపీడీవో లావణ్య, ఆర్ అండ్ బి, అధికారులు, పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# సినిమా





## ట్రాక్ తప్పుతున్నాడా..?

తెలుగు ఇండస్ట్రీలో నటకిరీటి రాజేంద్రప్రసాద్ పేరు చెప్పగానే కామెడీ, ఎమోషనల్ పాత్రలు గుర్తొస్తాయి. కానీ ఇటీవల కాలంలో ఆయన మాటలు మాత్రం ఓవర్ బిల్డప్‌తో నిండిపోయి, మిస్‌ఫైర్ అవుతున్నాయి. రాబిన్ హుడ్ సినిమా ప్రమోషన్స్‌లో తన పాత్ర నచ్చకపోతే పేరు మార్చుకుంటానని, మాస్ జాతర క్లైమాక్స్ చూసి విజిల్స్ పడకపోతే ఇండస్ట్రీ నుంచి వెళ్ళిపోతానని చెప్పడం ఇందుకు ఉదాహరణలు. ఈ స్టేట్‌మెంట్స్ ఆయనకు ట్రోలింగ్ తెచ్చిపెట్టాయి. ఇలాంటి ఓవర్ కాన్ఫిడెంట్ మాటలు ప్రచారం కోసమే అయినా.. సినిమా ఫలితం బట్టి బూమరాంగ్ అవుతున్నాయని అంటున్నారు నెటిజన్లు. మాస్ జాతర రిలీజ్ తర్వాత రాజేంద్రప్రసాద్ మాటలను బాగా వైరల్ చేస్తున్నారు కొందరు. సినిమా ఎలా ఉందనే విషయం పక్కనబెడితే రాజేంద్రుడి స్పీచ్ మాత్రం ట్రెండింగ్‌లోకి వచ్చేసింది.

ఇదంతా పబ్లిసిటీ స్టంట్ అయినా.. సీనియర్ నటుడిగా ఇంత బోల్డ్‌గా మాట్లాడటం ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది. 2024 అక్టోబర్‌లో రాజేంద్రప్రసాద్ కూతురు గాయత్రి గుండెపోటుతో మరణించింది. ఆమెకు భర్త, చిన్న కూతురు ఉన్నారు. గాయత్రి లవ్ మ్యారేజ్ చేసుకున్న తర్వాత కొంతకాలం తండ్రితో మాట్లాడలేదు. ఆయన ఆమెను తల్లిలా చూసుకునేవారు.. ఈ దురదృష్టకర ఘటన ఆయనపై తీవ్ర మానసిక ప్రభావం చూపింది. షూటింగ్‌లో ఉండగా వార్త విని హాస్పిటల్‌కు చేరుకున్నా.. ఆమెను చివరిసారి చూడలేకపోయాను అంటూ కన్నీరు పెట్టుకున్నాడు రాజేంద్ర ప్రసాద్. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ వంటి సెలబ్రిటీలు అప్పుడు వచ్చి సంతాపం తెలిపారు. ఈ ట్రాజెడీ తర్వాత ఆయన మాటలు కాస్త ట్రాక్ తప్పుతున్నాయి.

మొదట్లో కూతురు పోయిన బాధలో మాట్లాడుతున్నాడులే అని వదిలేసారు కానీ రాను రాను ఆ మాటలు కాస్త ట్రాక్ తప్పుతున్నాయనే విమర్శలు ఎక్కువగానే వస్తున్నాయి. దుఃఖం నుంచి బయటపడేందుకు సినిమాలపై ఎక్కువ ఫోకస్ పెట్టి, కాన్ఫిడెంట్ స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారేమో అనే చర్చ కూడా జరుగుతోంది. రాజేంద్రప్రసాద్ స్టేట్‌మెంట్స్ రిలీజ్ ముందు బజ్ క్రియేట్ చేస్తున్నాయి కానీ, సినిమా ఫలితం బట్టి బ్యాక్‌ఫైర్ అవుతున్నాయి. రాబిన్ హుడ్‌లో ఆయన పాత్రకు మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది.. కానీ సినిమా అంచనాలు నెరవేరలేదు. మాస్ జాతరలో క్లైమాక్స్‌లో ఆయన రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ రివీల్ బాగున్నా.. మొత్తం సినిమా రొటీన్ స్టోరీ లైన్‌తో ఉంది. దాంతో ఇండస్ట్రీ వదిలేసి వెళ్తా అనే మాటలు ట్రోల్స్‌కు గురయ్యాయి.

నాగవంశీ లాంటి ప్రొడ్యూసర్లు కూడా ఇలాంటి స్టేట్‌మెంట్స్‌తోనే గతంలో ట్రోల్ అయ్యారు. అందుకే మొన్న మాస్ జాతర ఈవెంట్‌లో నాగవంశీ అస్సలేమీ మాట్లాడలేదు. అదే ఈవెంట్‌లో రాజేంద్రప్రసాద్ మాటలు పబ్లిసిటీకి ఉపయోగపడ్డాయి. కానీ లాంగ్ టర్మ్‌లో ఈ మాటలు ఆయన ఇమేజ్‌కు హాని కలిగిస్తున్నాయంటున్నారు అభిమానులు. రాజేంద్ర ప్రసాద్ లాంటి సీనియర్ ఆర్టిస్ట్ ఇలాంటి బోల్డ్ స్టేట్‌మెంట్స్ ఇవ్వడం ఇండస్ట్రీలో కొత్త ట్రెండ్‌ను సూచిస్తోంది. కూతురు మరణం తర్వాత ఆయన మానసికంగా కుంగిపోయి, సినిమాల ద్వారా బయటపడే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఈ ఓవర్ హైప్ మిస్‌ఫైర్ అవుతుంది కాబట్టి కాస్త చూసుకుని మాట్లాడితే బెటర్ అంటున్నారు విశ్లేషకులు. మరి రాజేంద్రుడు మారతాడా.. మాట అదుపులో ఉంచుకుంటాడా అనేది చూడాలిక.





## ఆరోగ్యంతో పాటు అందానికి..

స్ట్రాబెర్రీలు ఎంత ఆకర్షణీయంగా కనిపిస్తాయో, తినడానికి కూడా అంతే రుచికరంగా ఉంటాయి. స్ట్రాబెర్రీలలో ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇవి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. రోజూ స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. వ్యాధుల నుండి రక్షిస్తుంది. స్ట్రాబెర్రీలలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. అధిక రక్తపోటు ఉన్న వృద్ధులకు స్ట్రాబెర్రీలు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. స్ట్రాబెర్రీలలో పొటాషియం అధికంగా ఉంటుందని, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

స్ట్రాబెరీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గ్లైసెమిక్ సూచీ కూడా తక్కువగా ఉంటుంది. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయిలు హఠాత్తుగా పెరగనివ్వకుండా చేస్తాయి. అంతేకాదు, ఇది గుండె ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెంచుతుంది. తద్వారా గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. రోజూ స్ట్రాబెర్రీలను తినడం వల్ల శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. దీర్ఘకాలిక మలబద్ధకానికి చికిత్స చేస్తుంది .

స్ట్రాబెరీలో విటమిన్ సి ఉంటుంది. ఇది సీజనల్ జబ్బులు రాకుండా కాపాడుతుంది. స్ట్రాబెరీలో ఉండే విటమిన్ సి, ఎలెజిక్ యాసిడ్ కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. దీంతో మీ చర్మం సన్ డ్యామేజ్ కాకుండా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్ గుణాలు అధికంగా ఉండే ఈ పండు వృద్ధాప్యాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల ముడతలు అదుపులో ఉండి, యవ్వన చర్మాన్ని ఎక్కువ కాలం కాపాడుతుంది.



## తొక్కే కదా అని పారేయకండి..

నిమ్మ తొక్కలు నిజంగా ఇంట్లో ఒక మాయాజాలం చేస్తుంది. వాటిని పారవేయడం చేయకండి. దీంతో క్లీనింగ్, చర్మాన్ని తాజాగా ఉంచడం కోసం లేదా మీ ఇంటిని మంచి వాసనతో నింపడం కోసం వరకు నిమ్మ తొక్కలు ప్రతిచోటా ఉపయోగకరంగా ఉంటాయి. కాబట్టి, తదుపరిసారి మీరు నిమ్మకాయను జ్యూస్ చేసినప్పుడు, దానిని పారవేయడానికి బదులుగా, తొక్కను ఉపయోగించండి. ఇది మీ ఇంటిని స్థిరంగా ఉంచుతుంది. మీ డబ్బును ఆదా చేస్తుంది.

నిమ్మ తొక్కలలో ఉండే సహజ నూనెలు, విటమిన్ సి మన చర్మం, జుట్టు, ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ తొక్కలు బ్యాక్టీరియాను చంపడానికి, దుర్వాసనలను తొలగించడానికి, వస్తువులను ప్రకాశవంతం చేయడానికి సహాయపడతాయి. ఈ తొక్కలో లభించే ముఖ్యమైన పోషకాలు ఇక్కడ ఉన్నాయి.

విటమిన్ సి: ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. కణాల నష్టాన్ని నివారిస్తుంది. ఫైబర్, పెక్టిన్: ఇవి జీర్ణవ్యవస్థకు సహాయపడతాయి. త్వరగా ఆకలి వేయకుండా, ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి.

ఫ్లేవనాయిడ్స్, డి-లిమోనీన్: ఇవి కొవ్వు జీవక్రియను పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం: ఇవి ఎముకల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తాయి. శరీర విధులను నియంత్రిస్తాయి.

కొవ్వు జీవక్రియ మీరు బరువు పెరగటం గురించి ఆందోళన చెందుతుంటే, ఖచ్చితంగా మీ ఆహారంలో నిమ్మ తొక్కను చేర్చుకోండి. ఇది బరువు తగ్గడానికి బాగా సహాయపడుతుంది. నిమ్మ తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. అందువలన, ఇది కేలరీల తీసుకోవడం నియంత్రించడంలో సహాయపడుతుంది.

ముఖ్యంగా, నిమ్మ తొక్కలోని %ణ%- లిమోనీన్ అనే సమ్మేళనం శరీర కొవ్వును కాల్చడానికి జీవక్రియను మెరుగుపరుస్తుంది. ఈ సహజ నూనె బొడ్డు కొవ్వును కరిగించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది కొవ్వును సమర్థవంతంగా కరిగించి బరువు నిర్వహణకు మద్దతు ఇస్తుంది.

నిమ్మ తొక్కను పేస్ట్ లా ఎలా ఉపయోగించాలి? మీ దినచర్యలో నిమ్మ తొక్కలను చేర్చుకోవడం చాలా సులభం. వాటిని బాగా కడిగి, ఎండలో లేదా స్టవ్ మీద తక్కువ మంట మీద ఆరబెట్టండి. వాటిని బ్లెండర్ లో మెత్తగా పొడి చేయండి. ఈ పొడిని ప్రతి ఉదయం ఒక గ్లాసు నీటిలో లేదా గోరువెచ్చని నీటిలో కలిపి త్రాగాలి.

## గాయం కారణంగా ఛాన్స్ మిస్ చేసుకున్న స్టార్ క్రికెటర్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత.. ఆస్ట్రేలియాలో జరగబోయే బిగ్ బాష్ లీగ్?లో ఆడటానికి సిద్ధమైన భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. బీబీఎల్ తదుపరి సీజన్‌లో సిడ్నీ థండర్ తరఫున ఆడడం దాదాపు ఖాయమైనప్పటికీ, గాయం కారణంగా ఆయన ఈ లీగ్ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. అశ్విన్ గనుక ఆడి ఉంటే, బీబీఎల్లో ఆడిన మొట్టమొదటి భారత పురుష క్రికెటర్‌గా చరిత్ర సృష్టించి ఉండేవారు. అశ్విన్‌కు అయిన గాయం ఏమిటి? ఎప్పుడు తిరిగి వచ్చే అవకాశం ఉంది? వంటి వివరాలు ఈ వార్తలో చూద్దాం.

భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ క్రికెట్ మైదానంలోకి తిరిగి రావడానికి మరింత వేచి చూడాల్సి వస్తుంది. మోకాలి గాయం కారణంగా ఆయన ఆస్ట్రేలియాలో జరగబోయే బిగ్ బాష్ లీగ్ 15వ సీజన్ నుంచి తప్పుకున్నారు. అశ్విన్ బీబీఎల్ లో సిడ్నీ థండర్ జట్టు తరఫున పూర్తి సీజన్ ఆడటానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒకవేళ అశ్విన్ ఆడి ఉంటే బీబీఎల్ చరిత్రలో ఆడిన మొట్టమొదటి భారత పురుష క్రికెటర్‌గా నిలిచి ఉండేవారు. కానీ గాయం కారణంగా ఈ చారిత్రక అవకాశం ప్రస్తుతానికి మిస్ అయింది. అశ్విన్ త్వరగా కోలుకుంటే, సీజన్ మధ్యలో సిడ్నీ థండర్ జట్టు అతన్ని తిరిగి ఆడటానికి ఆహ్వానించే అవకాశం ఉంది. అశ్విన్ స్వయంగా సోషల్ మీడియాలో ఒక ప్రకటన





విడుదల చేసి, తన గాయం, బీబీఎల్ నుంచి వైదొలగడం వెనుక కారణాలను తెలియజేశారు. "బీబీఎల్ తదుపరి సీజన్‌కు చెన్నైలో సిద్ధమవుతున్న సమయంలో నాకు మోకాలిలో గాయం అయింది. పరీక్షల తర్వాత, నేను బీబీఎల్ 15లో ఆడలేనని తెలిసింది" అని అశ్విన్ తన ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియన్ అభిమానుల ముందు ఆడటానికి తాను ఎంతగానో ఉత్సాహంగా ఉన్నానని, కానీ ఈ నిర్ణయం తీసుకోవడం తనకు బాధ కలిగించిందని ఆయన వ్యక్తం చేశారు.

సిడ్నీ థండర్ ఆటగాళ్లు, సిబ్బంది తనకు పూర్తి మద్దతు ఇచ్చారని అశ్విన్ తెలిపారు. మైదానంలో లేకపోయినా, తాను థండర్ మహిళా, పురుషుల జట్లను ఉత్సాహపరుస్తూ ఉంటానని చెప్పారు. రవిచంద్రన్ అశ్విన్ అదే సంవత్సరంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత బీబీఎల్ లో ఆడాలని నిర్ణయించుకున్నారు. అశ్విన్ ఈ సంవత్సరం ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. ఆ తరువాత అంతర్జాతీయ లీగ్‌లలో ఆడటానికి మొగ్గు చూపాడు. బిగ్ బాష్ లీగ్ 15వ సీజన్ డిసెంబర్ 14 నుంచి జనవరి 25 వరకు జరగనుంది. సిడ్నీ థండర్ జట్టు తమ మొదటి మ్యాచ్‌ను డిసెంబర్ 16న హెూబర్ట్ హరికేన్స్‌తో ఆడాల్సి ఉంది. ఈ మధ్యలో అశ్విన్‌కు %×టూ%20 లీగ్‌లో ఏ జట్టు కూడా కొనుగోలు చేయకపోవడం గమనార్హం.

## ఆరంగేట్రంలోనే హాఫ్ సెంచరీ.

సౌత్ ఆఫ్రికా క్రికెట్‌కు సంబంధించిన ఓ యువ సంచలనం ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించింది. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీకి చెందిన టీనేజ్ సెన్సేషన్, లువాన్-డ్రే ప్రిటోరియస్ తన తొలి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. పాకిస్థాన్‌తో ఫైసలాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన ఈ లెఫ్ట్ హ్యాండర్, కేవలం 47 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అంతేకాదు, ఈ 19 ఏళ్ల యువ ఆటగాడు.. క్రికెట్ దిగ్గజం జాక్వెస్ కల్లిస్ నెలకొల్పిన 30 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టి, సౌత్ ఆఫ్రికా తరఫున అతి పిన్న వయసులో వన్డే హాఫ్ సెంచరీ చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు.సౌత్ ఆఫ్రికా యువ బ్యాట్స్‌మెన్ లువాన్-డ్రే ప్రిటోరియస్ తన అంతర్జాతీయ కెరీర్‌ను అద్భుతంగా ప్రారంభించాడు. పాకిస్థాన్‌తో ఫైసలాబాద్‌లో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో అతను తనదైన స్ట్రోక్స్ ఆడారు. ఈ లెఫ్ట్ హ్యాండర్ కేవలం 47 బంతుల్లో వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించాడు. ప్రిటోరియస్ తనదైన దూకుడైన ఆటను ప్రదర్శించాడు. పాకిస్థాన్ పేసర్ నసీమ్ షా తొలి ఓవర్‌లోనే రెండు బౌండరీలు కొట్టడం ద్వారా తన వన్డే కెరీర్‌ను ఆరంభించాడు. స్పిన్నర్ సల్మాన్ అలీ ఆగా బౌలింగ్‌లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్ బాదాడు. అబ్రార్ అహ్మద్ బౌలింగ్‌లో సింగిల్ తీసి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.తొలి మ్యాచ్‌లోనే హాఫ్ సెంచరీ సాధించడంతో, ప్రిటోరియస్ సౌత్ ఆఫ్రికా క్రికెట్ చరిత్రలో 30 ఏళ్లుగా ఉన్న ఒక పెద్ద రికార్డును బద్దలు కొట్టాడు. 19 ఏళ్ల 222 రోజుల వయసులో హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా, లువాన్-డ్రే ప్రిటోరియస్ సౌత్ ఆఫ్రికా తరఫున వన్డేల్లో అతి పిన్న వయసులో 50 పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను 1996లో 20 ఏళ్ల 93 రోజుల వయస్సులో ఇంగ్లాండ్‌పై హాఫ్ సెంచరీ సాధించిన క్రికెట్ దిగ్గజం జాక్వెస్ కల్లిస్ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ జాబితాలో క్వింటన్ డి కాక్ కూడా ఉన్నాడు. ప్రిటోరియస్ ఇప్పటికే మూడు ఫార్మాట్లలో తన ప్రతిభను చాటుకున్నాడు. ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ ఈ యువకుడిని ముందుగానే గుర్తించింది. ఈ ఏడాది జూలైలో జింబాబ్వేతో జరిగిన టెస్ట్ అరంగేట్రంలోనే ప్రిటోరియస్ 160 బంతుల్లో 153 పరుగులు సాధించి అద్భుతంగా రాణించాడు. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఐపీఎల్?లో, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ నితీష్ రాణా స్థానంలో ఈ 19 ఏళ్ల యువ ఆటగాడిని కొనుగోలు చేసింది. ఫ్రాంచైజీ అతన్ని దీర్ఘకాలిక పెట్టుబడిగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అద్భుతమైన ప్రదర్శనల నేపథ్యంలో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ ఐపీఎల్ 2026 సీజన్ కంటే ముందు అతన్ని అట్టిపెట్టుకునే అవకాశం ఎక్కువగా ఉంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.Published by Banka Indira. at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com